# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**విజయవాడ తూర్పు, జనవరి 26 (ప్రభాతవార్త ) :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యాలు ద్వారా భారతదేశపు సాంస్కృతిక వైవిధ్యం, మహనీయుల త్యాగాలు, దేశ కీర్తి శిఖరాల సమర్థతను, ప్రతిభను ప్రతిబింబించాయి. ముఖ్యంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే ప్రదర్శనలు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాలను రేకెత్తించాయి. ఏకేటీపీ మునిసిపల్ హైస్కూల్ (సత్ నారాయణపురం), శ్రీరామ్ పబ్లిక్ స్కూల్ (సింగ్‌నగర్), డీఎస్ఎంసీ హైస్కూల్ (విద్యాధరపురం), కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ, పావని నరేంద్ర కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ, బిషప్ అజరయ్య బాలికల హైస్కూల్ చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలలో డీఎస్ఎంసీ హైస్కూల్ (విద్యాధరపురం), కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ మొదటి బహుమతి సాధించగా, పావని నరేంద్ర కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ ద్వితీయ బహుమతిని, ఏకేటీపీ మునిసిపల్ హైస్కూల్ (సత్యనారాయణపురం), శ్రీరామ్ పబ్లిక్ స్కూల్ (సింగ్‌నగర్) పాఠశాలలు తృతీయ బహుమతిని పొందాయి.



# రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం అందించింది

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త:** రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వాన్ని అందించిందని ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కార్పొరేషన్ ప్రధాన కార్యలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన జాతిపిత మహాత్మాగాంధీ,రాజ్యాంగ



రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఆయనతో పాటు మేయర్ రాయన భాగ్యలక్ష్మి పూ మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగర మేయర్ భాగ్యలక్ష్మి నగరపాలక సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్సిసి,ఆర్మీ,నేవీ,ఎయిర్విన్,దళాల విద్యార్థుల గౌరవ వందనాన్ని వారిద్దరూ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరికీ స్వేచ్ఛ,న్యాయం,సమానత్వం ఉండాలని, ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని,ఇది మనందరం గౌరవించాల్సిన రోజని, దేశం విభిన్న సంస్కృతులు,భాషలు,మతాలు,శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన దేశమని, గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని, ప్రతి పైౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసిందని, ఈ వైవిధ్యాన్ని సీ ్వకరించి ఐక్యమైన,సంపన్నమైన భారతదేశం కోసం కృషి చేయాలన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐకమత్యంతో నగరాభివృద్ధి సాధ్యమని,ప్రజలు స్వేచ్ఛ,స్వాతంత్ర్యం జీవించడానికి కల్పించిన రాజ్యాంగం జనవరి 26,1950 నుండి అమల్లోకి రావడం వలన మనము గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదని, మన రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలను గుర్తు చేస్తుందన్నారు. విజయవాడ నగరానికి వచ్చిన సూపర్ స్వచ్ఛ్ లీగల్ అవార్డు ఎంతో గర్వించతగ్గ విషయమని,ఇది కేవలం అందరి సహకారంతోనే జరిగిందన్నారు. విజయవాడ ఇలాగే దినాదినాభివృద్ధి చెందాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ అభివృద్ధితో పొందుపర్చిన సంస్థ టేబుల్ టాప్ క్యాలెండర్‌ను వీరు ఆవిష్కరించారు. వివిధ విభాగాల్లో గల ప్రతిభావంతులకు ప్రతిభా పురస్కారాలను వీరిద్దరు కలిసి అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,అవుతు శ్రీశైలజ,సిపిఐ ఫ్లోర్ లీడర్ సత్తిబాబు,కార్పొరేటర్లు అంబడిపూడి నిర్మలాకుమారి,పుప్పాల నరసకుమారి,నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ (జనరల్) ఎ.రవీంద్రరావు,చీఫ్ మెడికల్ హెలప్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్,ఇన్‌ఛార్జి సిపి సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీథర్,ఎస్ఈ వర్క్స్ చంద్రశేఖర్, పిఓ(యుసిడి) పి.వెంకటనారాయణ,జోనల్ కమీషనర్‌కె.షమ్మీ,అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ అవార్డు" గ్రహీతగా వత్సవాయి తహశీల్దార్

**వత్సవాయి, జనవరి 26, ప్రభాతవార్త :** నందిగామ డివిజన్, వత్సవాయి మండలం లో బాధ్యతలు నిర్వర్తిస్తూ పని పట్ల అంకితభావానికి గౌరవం ఉత్తమ తహసీల్దార్ అవార్డు" గ్రహీతగా అత్యుత్తమ సేవలు అందిస్తున్న వత్సవాయి తహశీల్దార్



వెంకటేశ్వరరావు (రాహుల్) 2026 జనవరి 26న కృష్ణాజిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా "బెస్ట్ తహసీల్దార్,అవార్డు" ను అందుకున్నారు. పని పట్ల అంకితభావంతో, బాధ్యతతో ముందుకు సాగే తహసిల్దార్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల కార్యాలయ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది తమ అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు సదస్సు

**పెనమలూరు జనవరి26,ప్రభాతవార్త :** విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలోని వీఆర్ సిద్ధార్థ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. సోమవారం సివిల్ ఇంజ నీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నెక్ట్స్ జెన్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీస్ ఫర్ డిజాస్టర్ రెసిలియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏఐసీటీఈ ఏటీఏఎల్ అకాడమీ ఆర్థికసహకారం అందిస్తోందని తెలిపారు. ప్రారంభోత్స వానికి ఉపకులపతి ప్రొఫెసర్ పి.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులను తట్టుకునే మౌలిక వసతుల అభివృద్ధిలో ఆధునిక సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారు, ఈఎఫ్‌డీపీలో మొత్తం 13మంది ఉప న్యాసాలు అందించనున్నారని తెలిపారు. విదేశీవిద్యా సంస్థలు, ఐఐటీలు,ఎన్ఐటీల అధ్యాపకులతో పాటు పరిశ్రమ నిపుణుల రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొంటున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా సుమారు 500మంది అధ్యాపకులు మరియు



పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ వి.మల్లికార్జున,ఎస్.ఆర్ఆర్ తేజ సమన్వయకర్తలుగా వ్యవహరించారని తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గంపలగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గంపలగూడెం మండలంలో



సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టీ సరస్వతి పతాకావిష్కరణ చేసి, గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్, పలువురు నాయకులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్ కుమార్, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఆర్ సునీల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శృతి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఈ గణతంత్ర వేడుకలు జరిగాయి.

## జిల్లా ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా సుమలత

**గంపలగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:** గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న సుమలత జిల్లా ఉత్తమ స్టాఫ్ నర్స్ గా అవార్డు అందుకున్నారు. సోమవారం విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జి లక్ష్మిశ, విజయవాడ సి పి రాజశేఖర్



బాబు చేతుల మీదగా సుమలత ఉత్తమ స్టాఫ్ నర్స్ అవార్డు అందుకున్నారు. పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శృతి, పీహెచ్ఎన్ పార్వతి, ఎం పి హెచ్ ఎస్ అజ్మీర పుట్టి, ఏఎన్ఎంలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శి సునీల్ కుమార్‌కు సత్కారం

**గంపలగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గంపలగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న ఆర్.సునీల్ కుమార్ కు సోమవారం



కార్యాలయ సిబ్బంది సన్మానం చేశారు. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు కార్యదర్శిగా పనిచేస్తున్న సునీల్ కుమార్ పదోన్నతి పై గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా గంపలగూడెం వచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధుల్లో బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్ ను గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ, ఉప సర్పంచ్ కొల్లా నాగరాజు, నాయకులు కాజా రవికుమార్, కోట వెంకటేశ్వరరావు, పలువురు వార్డు మెంబర్లు సత్కరించారు. ఈ సందర్భంగా, పంచాయితీ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని సునీల్ తెలిపారు.

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు జిల్లా ఎస్పీ

**గుంటూరు క్రైమ్, జనవరి26,ప్రభాతవార్త:** తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామంలో నిర్వహిస్తున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రత,బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా సభావేదిక, గ్యాలరీలు, భద్రతా తనిఖీలు నిర్వహించే ప్రాంతాలు, వీవీఐపీ,వీఐపీ ఆహ్వాన ప్రదేశాలు, వేడుకల ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలన చేశారు. అన్ని ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి, విధులను పటిష్ఠంగా, నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా సభావేదికలు,గ్యాలరీల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అత్యంత అప్రమత్తతతో, మెలకువగా ఉండాలని, అలాగే ప్రజలతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను పరిశీలించి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, డ్రోన్ కెమెరాల ద్వారా విస్తృత గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గుర్తించిన వెంటనే ఎస్పీ దృష్టికి తీసుకురావాలని, కమాండ్ కంట్రోల్ కేంద్రం ఇంచార్జ్‌కు స్పష్టమైన సూచనలు చేశారు. బీడీ (తీడీ) టీమ్ నిర్వహిస్తున్న భద్రతా తనిఖీలను పరిశీలించి, వేడుకలకు హాజరయ్యే వీవీఐపీలు, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీస్ అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయం, క్రమశిక్షణ, అప్రమత్తతతో విధులు నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టంగా అమలు చేసి, గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ సూచించారు.

# ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో రిపబ్లిక్‌డే వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం టౌన్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ప్రిన్సిపాల్ రత్నదుర్గ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నదుర్గ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం గురించి భారత రాజ్యాంగం విలువల గురించి రాజ్యాంగ నిర్మాత భారతరత్న బిఆర్ అంబేద్కర్ గొప్పదనం గురించి మాట్లాడుతూ వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ వినోద్, కోఆర్డినేటర్ సురేష్, డీన్ తాతారావు, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ బుచ్చిబాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు జాతీయ గీతాలు ప్రసంగాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.



# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో వివిధ ప్రభుఉత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో సోమవారం రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ ఆఫీసులో తహశీల్దార్ నడికుడ అరవింద్ ఎంపిడివో బి.శ్రీనివాసరావు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గంధం మహాలక్ష్ముడు, కెజిబివి వద్ద వెలుగు ఆఫీస్‌లో వెలుగు ఎపిఎం వై.యెహోషువా, సిసి బి.రవి, ఎంఎస్ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీలత, మండలంలోని వివిధ గ్రామా పంచాయతీ సచివాలయాల వద్ద సెక్రటరీలు, కార్యదర్శులు పాల్గొని జెండాను ఎగురవేశారు. కెడిసిసి బ్యాంక్‌లో మేనేజర్ చంద్రశేఖర్ ఆజాద్, పిఎసిఎస్‌ల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.



# అధికారులకు అవార్డులు అందజేత

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా,సిపి రాజశేఖరబాబులు పోలీసు అధికారులు,సిబ్బందికి 2025 సంవత్సరనాకిగాను డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డులను అందించారు. 2025 సంవత్సరానికి గాను పోలీస్ శాఖలో విశేష ప్రతిభ కనబర్చిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 20 మంది (4 సిల్వర్,16 బ్రాంజ్ మెడల్స్) పోలీస్ అధికారులు,సిబ్బందికి డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డులను ప్రకటించారు. సదరు సిబ్బందికి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గణతంత్ర వేడుకల అనంతరం సిపి,జిల్లా కలెక్టర్‌లు అవార్డులను అందించి వారిని అభినందించారు.

**డిజిపి కమాండేషన్ డిస్క్ సిల్వర్ మెడల్స్ పొందినవారు :** మహిళా పిఎస్‌కు చెందిన వైవి శ్రీధర్,సిటిసికి చెందిన మహిళా ఎఎస్ఐ బేబీరాణి,ఒన్‌టౌన్ పిఎస్‌కు చెందిన హెచ్‌సి జి.నాగరాజు,సిఎస్‌బికి చెందిన హెచ్‌సి పి.ప్రదీప్‌కుమార్‌లకు అందించారు.

**డిజిపి కమాండేషన్ డిస్క్ బ్రాంజ్ మెడల్స్ పొదిన వారు:** సిసిఆర్‌బి ఎస్ఐ ఎం.శ్రీధర్,మైలవరం సబ్ డివిజన్ ఎసిపి వై.ప్రసాద్,టాస్క్‌ఫోర్స్ ఎసిపి లతాకుమారి,నార్త్ సబ్ డివిజన్ ఎసిపి కె.స్రవంతి,5వ ట్రాఫిక్ ఎఎస్ఐ ఎల్.శ్రీనివాసరావు,చిల్లకల్లు స్టేషన్ ఎఎస్ఐ బి.హనుమయ్య,సిఎఆర్‌కు చెందిన ఎఆర్ హెచ్‌సి పి.కె.సుబ్బారావు,సిఎస్‌బికి చెందిన డి.శ్రీనివాసు,సిఎఆర్‌కు చెందిన ఎఆర్‌పిసి కె.శివ దుర్గాప్రసాద్,నున్న స్టేషన్‌కు చెందిన పిసి జమలయ్య,సిఎఆర్‌కు చెందిన ఎఆర్ హెచ్‌సి ఎన్.పవన్‌కుమార్,పటమటకు స్టేషన్‌కు చెందిన పిసి ఎం.కిరణ్,టాస్క్‌ఫోర్స్‌కు చెందిన పిసి సిహెచ్‌ఎంఎస్ నారాయణ,సిసిఆర్‌బికి చెందిన పిసి కె.శివరామకృష్ణ,అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన పిసి బి.కార్తీక్‌గౌడ్,కృష్ణలంకు చెందిన పిసి జి.ఫణికుమార్‌లకు బ్రాంచ్ మెడల్స్‌ను అందించారు.



## ఉత్తమ తహశీల్దార్ అవార్డు అందుకున్న నాగమణి

**తిరువూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం తిరువూరు తహశీల్దార్ వై.నాగమణి ఉత్తమ తహసిల్దార్‌గా జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



## ఉత్తమ పోలీసు అవార్డు అందుకున్న ఎస్ఐ

**తిరువూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలో ఉత్తమ పనితీరు చూపిన తిరువూరు పోలీస్ స్టేషన్ ఎస్సై వై.లక్ష్మి, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మరియు సీపీ ఎస్వీ రాజశేఖర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.



## ఉత్తమ సేవకు ప్రతిభ పురస్కారం, ప్రశంసా పత్రం అందుకున్న డీఐపీఆర్వో కార్యాలయ సిబ్బంది

**విజయవాడ తూర్పు, జనవరి 26 (ప్రభాతవార్త ) :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సంబంధాధికారి కేవీ. రమణారావు, అదనపు పీఆర్వో కె. రవి, ఏవీ సూపర్వైజర్ వివి.ప్రసాద్, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ధనుంజయరాజు, టైపిస్ట్ కె. గంగా



భవాని లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారాలందుకున్న వారికి సమాచార శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అందించిన ఉత్తమ సేవలకుగాను జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా సమాచార పౌర

## నేటి నుండి మార్చి 1వరకు డ్రగ్స్‌పై దండయాత్ర వేడుక

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్‌కమీషనరేట్ ఆధ్వర్యంలో సిపి ఎస్వీ రాజశేఖర్‌బాబు డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 27నుండి మార్చి 1వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్సై గంధం మహాలక్ష్ముడు సోమవారం తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 27 సాయంత్రం 4గంటలకు డ్రగ్స్‌పై దండయాత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ తర్వాత ఈ దండయాత్ర మైలవరం ఎ కొండూరు తిరువూరు మార్చి 1 వరకు జరుగుతుంది. ఈ దండయాత్రకు ప్రజలు సహకరించాలని ఎస్సై గంధం మహాలక్ష్ముడు తెలిపారు.

## ఘనంగా ఎంపిహెచ్‌సిలో గణతంత్ర వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేముల స్వాతి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం బాలబాలికలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌సి సిబ్బంది డాక్టర్ ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకులు

**తిరువూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.మనోజ జాతీయ పతాకావిష్కరణ చేశారు.



# ఆప్కాబ్ చైర్మన్ పదవి చేపట్టి 30 ఏండ్లు పూర్తి చేసుకున్న టీడీ జనార్ధన్

**వత్సవాయి, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలోని లింగాల గ్రామానికి చెందిన టీడీ జనార్ధన్ ఆప్కాబ్ చైర్మన్ పదవి 1996 జనవరి 26న చేపట్టారు. ఈ పదవి చేపట్టి నేటికీ 30 ఏళ్లు పూర్తయినాయి. ఆప్కాబ్ చైర్మన్ పదవి చేపట్టి మూడు దశాబ్దాలు పూర్తయిన ఆప్కాబ్ పదవి కాలంలో తాను చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణల వల్ల ఆప్కాబ్ చరిత్రలో టీడీ జనార్దన్ పేరు నేటికీ గుర్తుండి పోతూనే ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరికి పరిచయం అక్కర్లేదు, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, లక్ష్యసాధనతో తాను చేపట్టిన అన్ని రంగాల్లో అగ్రగామిగా సహకార సంఘాలను సమగ్ర గ్రామీణ అభివృద్ధి కేంద్రాలుగా మార్చి రైతాంగానికి విస్తృతంగా సేవలు అందించి కార్పొరేట్ బ్యాంకులు దీటుగా పలు సేవల్లో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకును నడిపించారు. ఇదేవిధంగా ఆప్కాబ్ చైర్మన్ గా కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి రాష్ట్ర స్థాయిలో అన్ని సహకార కేంద్ర బ్యాంకులను బలోపేతం చేశారు. ఉమ్మడి సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఆప్కాబ్ చైర్మన్ గా గ్రామాల్లో ఉన్న సహకార సంఘాలను రైతులకు చేరువుగా చేర్చి ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంకుకు దేశ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారు. తాను చేసిన సేవలకు గాను ప్రధానమంత్రి, రాష్ట్రపతి చేతుల మీదగా పలు అవార్డులను అందుకున్నారు.



# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

## మంగళగిరిలో లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి లోకేష్

మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త అందరం కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి రూపుదిద్దుకుంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం(తినిలిది) ఆత్మకూరు



పారిష్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎవరూ ఊహించని విధంగా మన మందిరాన్ని పునర్ నిర్మించుకోవడం జరిగింది. నేను ఎన్నోసార్లు మన గ్రామానికి వచ్చినా, చర్చికి వచ్చినా, దేవాలయానికి వచ్చినా ఒక్కటే చెబుతాను. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా దేవుడు మనకు ఇస్తాడు. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ మందిరం పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం దేవుడు కల్పించాడు. చర్చి నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తిచేయాలని చెప్పాను. ఏ పని చేసినా సంకల్పం, పట్టుదల ముఖ్యం. పునర్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అద్భుతంగా మందిరాన్ని నిర్మించారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంకల్పం, పట్టుదలకు ఇదో ఉదాహరణ. చేయి చేయి కలపితే మనం అనుకున్నది సాధించగలుగుతాం.



కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి..

ఈ రోజు సమాజాన్ని చూస్తే.. చిన్న, చిన్న విషయాలకే ఆందోళన చెందుతున్నారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేవుడు పరీక్ష పెడితే.. సంకల్పంతో జయించాలి. 2019లో మంగళగిరి నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మన గ్రామాన్ని, నియోజకవర్గాన్ని దేవుడి ఆశీస్సులతో దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోగలుగుతాం. మంగళగిరిని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం. కులాలు వేరైనా, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని, కష్టాలను కలిసికట్టుగా ఎదుర్కొందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, కేరళ రిటైర్డ్ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, ఏఈఎల్సీ మాజీ మధ్యమ గుంటూరు సినడ్ బిషప్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జె బాబూరావు, రెవరెండ్ జె.ఏసురత్నంతో పాటు సంఘ పెద్దలు, పాస్టర్లు, పెద్దఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు.

# సాహితీ ప్రియులను అలరించిన భువన విజయం

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** వివిధ రకాల ప్రక్రియలు, అవధానాలు, భువన విజయం తదితర సాహిత్య రూపకాలు తెలుగు భాషకే సొంతమని తెలుగు పండితులు, కవి, అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ అన్నారు. పొన్నూరుకు చెందిన ప్రతి మాసం వాణీ దరహాసం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణ బజారులోని శంకరమఠంలో జరిగిన భువన విజయం కార్యక్రమంలో మాట్లాడారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు, ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషయొక్క ప్రాచుర్యాన్ని నలు దిశలా చాటారన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందుతున్న తరుణంలో తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సి ఉందన్నారు. మాతృభాష వస్తే ఇతర భాషలను నేర్చుకోవడం సులభమవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రచయిత, గాయకుడు, కళాకారుడు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ మాట్లాడుతూ మాతృభాష అయిన తెలుగును పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రతి మాసం వాణీ దరహాసం సాహితీ సాంస్కృతిక సంస్థ తెలుగు భాషాభివృద్ధికి, ఆధ్యాత్మిక చింతనకు, వివిధ రకాల సాహిత్య ప్రక్రియలను సమాజంలోకి తీసుకెళ్ళేందుకు ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. ఈ సంస్థ ప్రతి మాసం సాహిత్య, సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన బ్రాహ్మణ మహాసభ గౌరవాధ్యక్షుడు కొలను మంగనాథరావు మాట్లాడుతూ స్వర్ణపురి పట్టణంలో తెలుగుభాషా పరిమళాలను వెదజల్లేందుకు, వివిధ సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలను కళాకారులకు, కళాభిమానులు, భాషాభిమానులకు పరిచయం చేసే ఉద్దేశంతోనే ఈ సంస్థను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ సంస్థ నిర్వహించే కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్ళేందుకు తన వంతు సహాయ సహకారాలు శక్తివంచన లేకుండా అందిస్తానన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భువన విజయ



కార్యక్రమం సాహిత్యాభిమానులను అలరించింది, ఉత్సాహాన్ని నింపింది. భువన విజయం సాహిత్య రూపకంలో శ్రీకృష్ణదేవరాయలుగా డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, మహామంత్రి తిమ్మరుసుగా డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, అల్లసాని పెద్దనగా మద్దాలి శ్రీనివాస్, ధూర్జటిగా కాశీభట్ల సుజన్ శర్మ, భట్టుమూర్తిగా హరి శంకర శర్మ, మాదయగారి మల్లనగా వైవిఎస్ఎస్ గిరిరావు, నంది తిమ్మనగా అగ్నిహోత్రం పవన్‌కుమార్, అయ్యలరాజు రామభద్రుడుగా ఆవంచ శారదా వరప్రసాద్, పింగళి సూరనగా సూరినేని ఆంజనేయులునాయుడు, తెనాలి రామకృష్ణుడుగా ఎం.కృష్ణకిషోర్, కవయిత్రి మొల్లగా పరాశరం శేషుకుమారి, సరసకవి అగ్నిహోత్రం శ్రీనివాసమారుతి తమ పద్య గానామృతంతో సాహిత్యాభిమానులను అలరించారు. ఎప్పుడో శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి సాహిత్య రూపకాన్ని ఇక్కడ ప్రదర్శిస్తుండడంతో సాహిత్యాభిమానులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం మీద భువన విజయం స్వర్ణపురి పట్టణంలోని సాహిత్యాభిమానులను, భాషాభిమానులను ఉర్రూతలూగించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి ఏఆర్‌కెస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధర తిలక్ నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# పెదనందిపాడులో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**పెదనందిపాడు జనవరి 26 (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలంలోని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాలు ఎగురవేసి 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదనందిపాడు తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబిద్ అలీ. పి ఎ ఎస్ కళాశాలలో నంది పాఠశాలలో. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య. పోలీస్ స్టేషన్లో ఎస్సై సత్యనారాయణ. అశోక పాఠశాలలో పో పూరి లక్ష్మీనారాయణ. లయన్స్ మాంటిసోరి పాఠశాలలో దాత తాళ్లూరి పూర్ణచంద్రరావు. పలు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాలు ఎగరవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు...ప్రైవేట్ పాఠశాలలకు దిటుగా పెదనందిపాడు ప్రభుత్వ జడ్పీ పాఠశాల లో గణతంత్ర వేడుకలు...... పెదనందిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ గురించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి వివరించారు.ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నారని మీరు కూడా వాళ్లను స్ఫూర్తిగా తీసుకొని మీ తల్లిదండ్రులకు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. తులతగణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథి పాల్గొన్న స్థానిక ఎస్ఐ సత్యనారాయణ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..



కొన్ని సంవత్సరాల తరువాత మళ్లీ ఈరోజు మాపాఠశాలలో గణతంత్ర వేడుకలు ఇలా చూడటం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు చేసిన విన్యాసాలు ఎంతో ఉల్లాసంగా ఉందని ఇలాగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. మోహనరావు సేవలను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, శినిగి మోహన్ రావు మాట్లాడుతూ. మాకు సహకరించిన పూర్వ విద్యార్థులు మా పాఠశాలకు కావలసిన మెటీరియల్ సొంత నిధులతో అందించిన ఎన్నారై ఆళ్ల వెంకట్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో రావిశివరామకృష్ణయ్య గుంటుపల్లి అప్పారావు, మేడిద సుధాకర్, వెల్లంకి శ్రీనివాసరావు, మక్కెన జవహర్ రాణి, సబ్బినేని వీరయ్య చౌదరి,దివి నాగరాజు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి26 (ప్రభాతవార్త):** భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ఉండడం గర్వించదగ్గ విషయమని టీడీపీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ అన్నారు.సోమవారం 77వ



గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రామలింగేశ్వరపేట లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.తొలుత జాతీయ జెండా ఆవిష్కరించి జాతిపిత మహాత్మాగాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనగణమన జీతాన్ని ఆలపించారు.అనంతరం సీనియర్ నాయకులు తాడిబోయిన హరిప్రసాద్, రిపబ్లికడే విశిష్టత గురించి తెలియచేస్తూ, నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేసినారు.ఈరోజు మనము స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తూ స్వేచ్ఛగా ఉండగలుగుటకు మూలకారణం డాకర్ బి.ఆర్. అంబెడ్కర్, దేశ విదేశాలు ఒక కమిటితో తిరిగి భారతదేశ ప్రజలకు అట్టడుగున ఉన్న వారికి వెంతో మేలు జరిగే విధంగా రచించిన రాజ్యాంగం మనము, వినుయోగించు కుంటూ తోటివారికి కూడా తోడ్పడ గలిగిన నాడే మనకోసం స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన మహాను భావులకు నిజమైన నివాళులు అర్పించిన వారమావుతామన్నారు.ఈ కార్యక్రమంలో, కేశన కోటేశ్వరరావు,అశోక్ వసంతం ,కౌన్సిలర్స్ దివి అనిత, అన్నం పిన్నారావు, బోయపాటి అరుణ, తాడిబోయిన బ్రమ్మేశ్వరావు ,అక్కిశెట్టి వెంకటేశ్వరావు,ఈదర వెంకట పూర్ణచందు,వేమూరి శేషగిరిరావు,యల్లంకి సాంబయ్య,మల్లవరపు విజయ్,సురేష్, కుదురవల్లి, బాబురావు,కోనేరు మధు, మల్లేశ్వరి,మరియు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నాదెండ్ల

**తెనాలి మున్సిపాలిటీ జనవరి26(ప్రభాతవార్త):** తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాలశాఖ మంత్రి, నాదెండ్ల మనోహర్ సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. కూటమి పార్టీల నేతలకు, కార్యకర్తలకు, వీర మహిళలకు మరియు కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గార్డులు వందనం సమర్పించారు.

# గణతంత్రదినోత్సవ వేడుకల్లో డాక్టర్ రవికుమార్‌కు 2అవార్డులు

**తెనాలి టౌన్ జనవరి26(ప్రభాతవార్త):** గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో



ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన సిబ్బందికి ప్రశంసా పత్రములను అందజేసి నారు. అందులో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలనలో గత 8 సంవత్సరాలుగా విశేష సేవలు అందించిన తెనాలి టీబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్,జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నారు. డాక్టర్ రవికుమార్ గత పది సంవత్సరములుగా అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సమాజ సేవలను గుర్తించి ఉత్తమ ఎన్జీవో గా ప్రశంస పత్రాన్ని కూడా అందుకున్నారు.రెండు అవార్డులను అందుకున్న డాక్టర్ పల్లికొండ రవికుమార్ ను తెనాలి టీబి యూనిట్ సిబ్బంది మరియు గుంటూరు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ఉద్యోగస్తులు ప్రసంశించినారు

అనంతరం డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ,ఒకే సంవత్సరంలో ఉత్తమ ఉద్యోగిగా,ఉత్తమ ఎన్జీవో ప్రెసిడెంట్ గా అవార్డులు అందుకోవటం సంతోషంగా ఉందని రాబోవు దినాల్లో ఉద్యోగిగా తన వంతు కృషిచేసి క్షయ వ్యాధిగ్రస్తులకు విశిష్టమైన సేవలు అందిస్తానని అలాగునే తన ట్రస్టు ద్వారా అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేస్తానని తెలియజేసినారు.ఈ ప్రశంస పత్రాలు పొందుకోవటం వలన తన బాధ్యతను పెంచిందన్నారు.

# పురపాలక సంఘ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి26(ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన



రాధిక,కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పట్టణ పారిశుధ్యం మరియు పౌర సేవల రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన మునిసిపల్ ఉద్యోగులు మరియు సచివాలయ సిబ్బందికి,మున్సిపల్ ఛైర్మన్ రాధిక,కమిషనర్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ మునిసిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాడిబోయిన రాధిక, వైస్ ఛైర్‌పర్సన్,కౌన్సిలర్ల, పురపాలక సంఘ అధికారులు,సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెనాలి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఛైర్మన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు..

# ప్రజాస్వామ్య విలువలను చాటి చెప్పేదే గణతంత్ర దినోత్సవం

## కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ సుబ్బారావు

**వట్టిచెరుకూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య విలువలను చాటి చెబుతూ మన హక్కులు మరియు బాధ్యతలను గుర్తుచేసేది రాజ్యాంగమని, ఈ రాజ్యాంగం అమలోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు



పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్.¯ ఽ.హరిబాబు జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మక రోజు జనవరి 25వ తేదీ అన్నారు. ఇది న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనమని వివరించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చే రూపొందించిన రాజ్యాంగం ప్రజాస్వామ్య విలువలను చాటి చెబుతూ, మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తుందని తెలిపారు. గణతంత్రం అంటే దేశ ప్రజలే అత్యున్నత అధికార వర్గమని, మన దేశాన్ని మనమే ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా పరిపాలించుకుంటున్నామని చెప్పారు. మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, మరియు సౌభ్రాతృత్వాన్ని గుర్తుచేసుకునే రోజని, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన ఘనత మన రాజ్యాంగానిది అన్నారు. భారతదేశపు రాజ్యాంగ ఔన్నత్యాన్ని దానికి కృషి చేసిన మహనీయులను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశాలలో మన దేశం ఒకటని, విద్య, వైద్య, వ్యాపార, కళా రంగాలలో భారతీయులు ప్రపంచ ఖ్యాతిని సాధిస్తున్నారని గుర్తుచేశారు. మన దేశ విద్యార్థులు ప్రపంచ నలుమూలలా ప్రముఖ కంపెనీలలో ఉపాధి సాధిస్తున్నారని, ఉన్నత స్థానాలలో ఉంటూ ప్రపంచ ఆర్థిక రంగాన్ని శాసిస్తున్నారని అది భారతీయులుగా మనకెంతో గర్వకారణమని తెలిపారు. ప్రారంభంలో ఎన్సిసి క్యాడెట్లు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎన్సిసి విద్యార్థుల కవాతు అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు వేడుకల్లో జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా.కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, 25(ఏ), 10(ఏ) బెటాలియన్ ఎన్.సి.సి అధికారులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత పోపూరి లక్ష్మీనారాయణకు అభినందనలు

పెదనందిపాడు జనవరి 26 (ప్రభాతవార్త) గుంటూరులో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ



వేడుకలలో పెదనందిపాడులో గత 35 సంవత్సరాల క్రితం అశోక పాఠశాల ఏర్పాటు చేసి ఎంతోమంది భావిభారత పౌరులను తయారు చేయడమే కాకుండా. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆ పాఠశాల.డైరెక్టర్ పోపూరి లక్ష్మీనారాయణకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా అవార్డు అందచేసారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణకు పాఠశాల యజమాన్యం. ఉపాధ్యాయులు. విద్యార్థులు. వారి శ్రేయోభిలాషులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రాజ్యాంగ విలువలను పెంచి విధంగా పౌరులు నడుచు కోవాలి

### వైకాపా జిల్లా అధికార ప్రతినిధి నాదెండ్ల

**వట్టిచెరుకూరు, జనవరి 26, ప్రభాతవార్త :** రాజ్యాంగ విలువలను మరింత పెంచేవిధంగా పౌరులంతా నడుచుకోవాలని, అప్పుడే సుస్థిరత, సౌభ్రాతృత్వం సాకారమవుతోందని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నాదెండ్ల రామచంద్రయ్య పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం



ఏటుకూరు బైపాస్ వద్దనున్న ప్రత్తి పాడు నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ నేతలు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రయ్య పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశ రాజ్యాంగ విలువలను మరింత ఇనుమడింపచేసే విధంగా పౌరులంతా నడుచుకున్నప్పుడే సుస్థిరత, సౌభ్రాతృత్వం సాకారమై, అందరూ ఆశించిన విధంగా అభివృద్ధి చెందిన దేశంగా ఉజ్వల భారత్ వెలుగొందుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటూ ఇతర ప్రముఖులందరి ఆశయాల సాధనకు పౌరులందరూ సమిష్టిగా ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చి, స్వాతంత్ర్య ఫలాలను అందరికీ అందించిన మహనీయుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని సూచించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ప్రారంభములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభలలో ప్రజల సమస్యలకు పరిష్కారం

**కొల్లిపర, జనవరి 26, ప్రభాతవార్త:** గ్రామ సభల ద్వారానే ప్రజల సమస్యలను పరిష్కరించుకోవచ్చుని సర్పంచ్ పిల్లి రాధిక చెప్పారు.సోమవారం మండల కేంద్రమైన కొల్లిపర పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభ నిర్వహించారు.ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా



జరిగిన సమావేశంలో పిల్లి రాధిక ప్రసంగిస్తూ గ్రామ సభలో నమోదైన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపిడివో భార్గవ్,ప్రభుత్వ శాఖల అధికారులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ రైతు పురస్కారం అందుకున్న మైనేని మురళీకృష్ణ

**కొల్లూరు, జనవరి 26 (ప్రభాతవార్త) :** గుంటూరులో గణతంత్ర వేడుకల్లో పశు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెయ్యి దూడల ఉత్పత్తిలో గణనీయ ఫలితాలు సాధించి ఎక్కువ పెయ్యి దూడలను ఉత్పత్తి చేసిన రైతు మైనేని మురళీకృష్ణకు పశుగణాభివృద్ధి సంస్థ



పురస్కారానికి ఎంపిక చేశారు. సోమవారం గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులు నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణను పలువురు అభినందించారు.

# పోతార్లంక సాయిబాబా గుడిలో చోరీ

**కొల్లూరు, జనవరి 26 (ప్రభాతవార్త) :** కొల్లూరు మండల పరిధి పోతార్లంక గ్రామం సాయిబాబా గుడిలో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలకొట్టి లోపలికి వెళ్ళి హుండీ పగలకొట్టి షుమారు 10వేలు నగదు దొంగిలించుకుని పోయారని దానిపై గుడి యాజమాన్యం ఫిర్యాదు మేరకు కొల్లూరు పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో, సంతానోత్పత్తి వైద్యశిబిరం

**తెనాలి టౌన్ జనవరి26(ప్రభాతవార్త):** స్థానిక బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా గల ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు, సోమవారం నోవా హాస్పిటల్ ఐవిఎఫ్ హాస్పిటల్ మరియు రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంయుక్తంగా సంతాన ఉత్పత్తి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి



సంతానం కలగనివారు వచ్చి తమ సమస్యలను చెప్పి నివారణ తెలుసుకుని వైద్య సహాయం తీసుకోవడం జరిగింది.గత సంవత్సరం రోటరీ తరపున నోవా హాస్పటల్ వారితో కలిసి ఏర్పాటు చేసిన క్యాంప్ కి వచ్చిన ఒక మహిళ నోవా హాస్పటల్ వారి వైద్య సహాయంతో ప్రెగ్నెన్సీ అవటం వలన డాక్టర్ ని కలిసి పండ్లు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు,గుమ్మడి వెంకటనారాయణ,అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్,డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రనాథ్,కార్యదర్శి మల్లాది అర్జున్,సూర్యనారాయణ, నోవా హాస్పిటల్స్ డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**వట్టిచెరుకూరు, జనవరి 26, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛాయుత భారతమని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను తెలుసుకుంటూ బాధ్యతలు నిర్వర్తించినప్పుడే నిజమైన పౌరసత్వం అవతరిస్తుందని తహసిల్దార్, మండలం మెజిస్ట్రేట్ క్షమారాణి అన్నారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునే పవిత్ర దినమని, వారి అమూల్య త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని వివరించారు .రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను తెలుసుకుంటూనే, మన బాధ్యతలను కూడా నిబద్ధతతో నిర్వహించాలని, ప్రతి పౌరుడు దేశ పురోగతికి తనవంతు కృషి చేయాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. జాతీయ గీతా లాపనతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో వీఆర్వోలు కోటేశ్వరరావు, గిరిధర్, పార్వతీశం, జూనియర్ అసిస్టెంట్ బద్రీనాథ్, వీఆర్ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో..అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం ఎస్సై బాబురావు. బ్రిటీష్ పాలకుల నుండి మన దేశాన్ని కాపాడిన త్యాగ వీరులు అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సై బాబురావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందన్నారు. భారత రాజ్యాంగం అంటే



కేవలం పుస్తకం కాదని, కోట్లాది భారతీయుల స్వేచ్ఛ గళం, దానిని గౌరవించడం మన కనీస ధర్మమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమలులోకి వచ్చిన రోజు జనవరి 26వ తేదీ అన్నారు. భారత రాజ్యాంగ విలువలను మరింత పెంచే విధంగా పౌరులంతా నడుచుకోవాలని, అప్పుడే సుస్థిరత, సౌభ్రాతృత్వం సాకారం మవుతోందని వివరించారు. మన దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రారంభంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీలు శ్రీనివాస్, పోతురాజు, శివశంకర్, మహిళా పిసి కె.శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలక రాజ్యం మండల పరిషత్తు సిబ్బంది రమణ, ఇందిరా, మహేష్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎంపీటీసీ సభ్యులు భీమినేని కోటేశ్వరరావు, కస్తూరి నాగరాజుకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవయవదానంతో 6గురికి కొత్త జీవితం

## అమర్ బాబు కుటుంబం స్ఫూర్తిదాయక నిర్ణయం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్ జనవరి 26 ప్రభాతవార్త :** అవయవదానంతో ఆరుగురికి కొత్త జీవితాన్ని అందించిన అమర్ బాబు కుటుంబ నిర్ణయం స్ఫూర్తిదాయకమని గుంటూరు పశ్చిమ



నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం రమేష్ హాస్పిటల్‌లో తెనాలికు చెందిన అమర్ బాబు రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అవ్వటంతో అవయవదానం చేయటానికి ముందుకు రావటంతో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ అమర్ బాబు సంఘటన సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి అని, తెనాలి మండలం పినపాడు గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మ కుమారుడు పెరుగు అమర్ బాబు 22 ఏళ్లకే రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారని, తెనాలి నుంచి రమేష్ హాస్పిటల్‌కు తీసుకువచ్చినా ఆయన ప్రాణాలను కాపాడలేకపోయామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే, హాస్పిటల్ వైద్యులు మరియు కౌన్సిలింగ్ బృందం అవయవదానం ద్వారా మరికొందరి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని కుటుంబ సభ్యులకు వివరించగా, ఎలాంటి సందేహం లేకుండా అత్యంత సహృదయంతో అమర్ బాబు అవయవాలను దానం చేయడానికి కుటుంబం ముందుకు రావడం అత్యంత అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.అమర్ బాబు రెండు కిడ్నీలు, ఒక హార్ట్, ఒక లివర్ మరియు రెండు కార్నియాలు మొత్తం ఆరు అవయవాలు విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చేయబడుతున్నాయని, ఈ అవయవదానం ద్వారా ఆరుగురికి కొత్త జీవితం లభించనుండటం నిజంగా అద్భుతమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. తమ కుమారుడిని శారీరకంగా కోల్పోయినా, అతని జీవితం మరికొందరిలో కొనసాగాలని భావించి ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న కోటేశ్వరమ్మ గారు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి మనస్ఫూర్తి త్యాగం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.అమర్ బాబు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన అవయవాలు పొందిన వారు జీవితాంతం ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆరుగురి జీవితాల్లో అమర్ బాబు సజీవంగా నిలిచిపోతారని, ఈ మొత్తం ప్రక్రియలో కుటుంబానికి ధైర్యం చెప్పి, సరైన కౌన్సిలింగ్ అందించి, అవయవదానాన్ని సక్రమంగా నిర్వహించిన రమేష్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అవయవదానం అనేది అనేక జీవితాలకు వెలుగునిచ్చే మహత్తర ప్రక్రియ అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# భర్తను హత్య చేసిన ఘటనలో భార్యతో సహా మరో ఇద్దరు అరెస్టు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలువూరు గ్రామంలో ఈ నెల 18న అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను అతి దారుణంగా హత్య చేసిన ఘటనలో భార్యతో సహా మరో ఇద్దరు నిందితుల అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ నెల 18వ తేదీన దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలువూరు గ్రామంలో నివసిస్తున్న లోకం.శివనాగరాజు అనే వ్యక్తి మరణానికి సంబంధించి అందిన సమాచారం మేరకు మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మం ఆధ్వర్యంలోని దుగ్గిరాల ఎస్సై వెంకట రవి అనుమానిత మరణంగా కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్ట్ మార్టం చేయించడం జరిగిందన్నారు.ఆ పోస్ట్ మార్టం రిపోర్టులో మృతుడి శరీరంపై కమిలిన గాయాలు తగిలి, ప్రక్కటెముకలు కూడా విరిగాయని రావడంతో మృతుడు భార్య అయిన లోకం.లక్ష్మి మాధురిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని చెప్పారు.ఈ విచారణలో మృతుడు లోకం.శివనాగరాజు తన భార్య లక్ష్మి మాధురిని 2008 సంవత్సరంలో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. విజయవాడలోని ఒక సినిమా థియేటర్లో మృతుడు నాగరాజు భార్య లక్ష్మి మాధురి పనిచేస్తున్న క్రమంలో అక్కడ పనిచేస్తున్న వేరే వ్యక్తి ద్వారా కొండవీటి గోపి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, తన భర్తకు కూడా గోపీని పరిచయం చేసి, ముగ్గురూ స్నేహితులుగా ఉంటూ వచ్చారు. కొద్ది రోజులు క్రితం మృతుడు నాగరాజు హైదరాబాద్ లో తన భార్య ప్రియుడైన గోపి పనిచేసే ఆఫీసులో డ్రైవర్ గా పనిచేస్తూ, తిరిగి దుగ్గిరాల రావడం జరిగింది.ఆ సమయంలో మృతుడు భార్య, పిల్లలతో కలసి ప్రియుడైన గోపి ఫ్లాట్ లో ఉండగా వారి మధ్య అక్రమ సంబంధం మరింతగా బలపడగా,



ఆ విషయం మృతుడికి తెలిసి తన భార్యను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శివనాగరాజును ఎలాగైనా చంపాలని లక్ష్మి మాధురి, గోపి ఇద్దరూ నిర్ణయించుకున్నారు. గోపి తన స్నేహితుడు, ఆర్ఎంపి డాక్టరైన కంభంపాటి. సురేష్ సహాయంతో నిద్ర మాత్రలు సేకరించి, వారిని లక్ష్మి మాధురి ఇవ్వగా, వాటిని . ఈనెల 18న లక్ష్మి మాధురి బిర్యానీలో కలిపి భర్తకు తినిపించింది. అతను నిద్రలోకి వెళ్లిన తరువాత ఆవిషయాన్ని ప్రియుడు గోపికి తెలపగా, గోపి తన స్నేహితుడు సురేష్ తో కలసి చిలువూరులోని మృతుడు ఇంటికి వచ్చి, ముగ్గురు కలసి ఒకరు చేతులు, ఒకరు కాళ్లు పట్టుకుని మరొకరు మృతుడినీ దిండుతో ఊపిరాడకుండా చేసి, ఛాతిపై ఒత్తిడి పెడుతూ హత్య చేయడం జరిగిందని విచారణలో తెలిసిందని ఎస్పీ తెలిపారు. మృతుడైన శివనాగరాజు గుండెపోటుతో మరణించాడని, అతని భార్య ప్రయత్నించినప్పటికీ, పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు అనుమానిత మరణంగా కేసుగా నమోదు చేసి, పోస్ట్‌మార్టం చేయించి, వచ్చిన నివేదిక ఆధారంగా హత్య కేసుగా మార్చి, దర్యాప్తు జరిపి నిందితుల నుఅరెస్ట్ చేశారు ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరచిన నార్త్ డిఎస్పీ మురళీ కృష్ణ మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మం, దుగ్గిరాల ఎస్సై వెంకట రవి , కానిస్టేబుల్ కుమార్, ఫరీద్ లను ఎస్పీ అభినందించారు.

# ఘనంగా వివా పాఠశాల వార్షికోత్సవం

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త:** వివా ది స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనడీ మరియు నెక్స్ట్ జెన్ స్కూల్ డైరెక్టర్ కోగంటి శ్రీకాంత్ బాబు, వివా వివిఐటి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ వేడుకలలో విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివా పాఠశాల వార్షికోత్సవ వేడుకలను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, అధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన "తెలుగు వైభవం" నృత్యరూపకం ఆకట్టుకుంది. విద్యార్థులలోని సృజనాత్మకనైపుణ్యాలతో రూపొందించిన సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రకళలు వారిలోని ప్రతిభను తెలియచేసాయి. విద్యా మరియు విద్యేతర అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన "కరేజ్" హౌస్ రోలర్ ట్రోఫీ దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్షిక ప్రణాళికను ప్రిన్సిపల్ చదలవాడ సరళ ప్రకటించారు. ముఖ్య అతిథి నెక్స్ట్ జెన్ స్కూల్ డైరెక్టర్ కోగంటి శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ అన్ని అంశాలపై విద్యార్థులు అవగాహన సాధించి పరిపూర్ణ వ్యక్తిగా మారి సమాజాని మంచి చేయాలని అన్నారు. విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రులు పాఠశాలలకు సహకరించాలని కోరారు. వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నదే వివా ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకసభ్యురాలు వాసిరెడ్డి అరుణప్రియ, వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, గుంటూరు క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, ఐబి ప్రోగ్రాం సంధానర్త కె.మాధవి, సిబిఎస్ఈ సంధానకర్త జ్యోతి మెటిల్డా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాల పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

### ముగ్గురు అరెస్ట్ - నగదు, సెల్‌ఫోన్లు, వాహనాలు సీజ్

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాల చెరువు సర్వీస్ రోడ్డుకు సమీపంలో ఉన్న బి.ఎస్.ఆర్. రెసిడెన్సీలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ బృందం సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించింది..బి.ఎస్.ఆర్. రెసిడెన్సీలోని 104వ



గదిలో కొందరు వ్యక్తులు పేకాటలో పాల్గొంటున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌బీ సీఐ-1 ఆదేశాల తో టాస్క్‌ఫోర్స్ సీఐకి తెలియజేయగా, మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దాడి చేపట్టారు.దాడుల సమయంలో గదిలో పేకాట ఆడుతున్న ఎం. విజయ్ కుమార్, ఏ. బాలాజీ, కె.ఎస్. పాదం అనే ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు ఉపయోగిస్తున్న రూ.17,440 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు టూ వీలర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీంద్ర నాయక్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి చట్టవిరుద్ధ పనుల్లో పాల్గొనే వారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.

# ఎస్ఆర్ఎమ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ ఉప కుల పతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ సమగ్రతను పరిరక్షించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని,



దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సిక్కిం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఐదేళ్ల సీనియారిటీ పూర్తి చేసుకున్న ఉద్యోగులను సత్కరించారు. యూనివర్సిటీ ఎన్ సీ సీ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ డీన్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు గురుదీప్ సింగ్, అనూప్ సింగ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణకు ఎస్పీ ప్రశంసా పత్రం అందజేత

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** తిరుపతి కళ్యాణి డాం వద్ద పోలీస్ శిక్షణ కళాశాల గ్రౌండ్ నందు సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనర్, అథ్లెటిక్స్ కోచ్ గా పనిచేస్తున్న మంగళగిరి కి చెందిన పి వి ఎస్ బి సత్యనారాయణ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఎస్పీ కే సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణలో భాగంగా తిరుపతి కళ్యాణ్ డ్యాం లోని పోలీస్ శిక్షణ కళాశాల నందు శిక్షణ పొందుతున్న 598 ఎస్ టి సి పిసి సివిల్ కానిస్టేబుల్స్ కు ఫిజికల్ ట్రైనర్ గా అథ్లెటిక్ కోచ్ పీవీఎస్‌బి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. కోచ్ సత్యనారాయణ తమ కళాశాలలో శిక్షణ పొందుతున్న నూతన కానిస్టేబుల్స్ కు ఎంతో అత్యుత్తమమైన శిక్షణ ఇస్తూ వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దు తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శిక్షణ కళాశాల వైస్ ప్రిన్సిపల్,



డి.ఎస్.పి శ్రీనివాస్ సిబ్బంది సత్యనారాయణకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి విజేత స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోచ్ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రీ మోఖమాటం వెంకటేశ్వరరావు మెమోరియల్ టీ 20 లీగ్

**గుంటూరువెస్ట్, జనవరి 26, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గా 28 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా



నిర్వహించిన "శ్రీ మోఖమాటం వెంకటేశ్వరరావు మెమోరియల్ టీ 20 లీగ్" గుంటూరు నగరంలో ఘనంగా ముగిసింది. ఎస్ ఎస్ జంబో కోకో - జి డి సి ఏ అనుబంధ క్లబ్ ఆధ్వర్యంలో, నిర్వాహకులు సింగరాజు లక్ష్మీకాంత్ నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఏపిసిఎస్ - ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జట్టు విజేతగా నిలవగా, ఏసి ఏ అనుబంధ క్లబ్ జీపీఎంసీసీ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.1,00,000 నగదు బహుమతి మరియు ట్రోఫీని స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు గారి సతీమణి మోఖమాటం మహాలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. రన్నరప్ జట్టుకు రూ.50,000 నగదు బహుమతి మరియు ట్రోఫీని జి డి సి ఏ అధ్యక్షులు చుక్కపల్లి రాకేష్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సింగరాజు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ, తాను ఇప్పటివరకు 500కి పైగా క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించి "500 నాట్ ఔట్" గౌరవాన్ని పొందడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు పేరు మీద ఈ టోర్నమెంట్ నిర్వహించడం తనకు అపారమైన సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం మన మధ్య నుంచి విడిచిపోయిన వెంకటేశ్వరరావు గారు దూరదృష్టి గల నాయకుడిగా, అత్యుత్తమ పరిపాలకుడిగా తన నిజాయితీ, అంకితభావం, నిస్వార్థ సేవలతో అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. క్రికెట్ క్రీడ అభివృద్ధి, ప్రోత్సాహానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఆయన ఆదర్శాలు, నాయకత్వ లక్షణాలు, ఉత్తమతపై ఉన్న నిబద్ధత నేటికీ మమ్మల్ని మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని, ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా క్రికెట్ క్రీడ అభివృద్ధికి మరిన్ని యువ నిర్వాహకులు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోఖమాటం మహాలక్ష్మి, జి డి సి ఏ అధ్యక్షులు చుక్కపల్లి రాకేష్, కార్యదర్శి శ్రీధర్, కౌన్సిలర్ ఎన్. శివరామకృష్ణ, ఇతర ప్రముఖులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా జాతీయ గణతంత్ర వేడుకలు

**కొల్లిపర, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని తహశీల్దార్,మండల పరిషత్,వివిధ ప్రభుత్వ



కార్యాలయాలలో సోమవారం 77వ జాతీయ గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి.జాతీయ పతాకాలను ఎగురవేసి వందన కార్యక్రమాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం విశిష్టత గురించి వక్తలు ప్రసంగించారు.ఈ వేడుకలలో ఎంపిపి భీమవరపు పద్మావతి,పరిపాలనాధికారి కిషోర్ కుమార్,డిప్యూటీ ఎంపిడిఓ భార్గవ్,ఎంపిటిసి సభ్యుడు హరికృష్ణ ,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, చౌడేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్,ఆర్ఐ వంశీకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

# పవన్ జోవిత ఫౌండేషన్ సేవలకు గుర్తింపు

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త :** పవన్ జ్యోతి ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సామాజిక సాంఘిక సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించింది. కరోనా సమయంలో ప్రజలకు అందించిన విస్తృత సేవలు, ప్రతి వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి గుంటూరు నగరంలోని



పలు ప్రాంతాలలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను పెడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్న ఫౌండేషన్ జిల్లా కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన అవార్డుల ఫంక్షన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఇండియా మేర భారత్ తరుపున " పవన్ జోవిత ఫౌండేషన్ ఫౌండర్" సీదా పవన్ కుమార్ " కి గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీన్ అన్సారీయా జిల్లా ఎస్పీ వాకుల్ జిందాల్ చేతులు మీదుగా అవార్డు ప్రదానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీదా పవన్ కుమార్ మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డు ఎంతగానో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.

# రాజ్యాంగం ను రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ ప్రదర్శన

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త:** కుట్రపూరిత రాజకీయ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ దళిత బహుజన పార్టీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. 77 వ ఘనతంత్ర రిపబ్లిక్ డే సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఖిఖిఖిఖిసేవ్ రాజ్యాంగ ఖిఖి కార్యక్రమం జరిగింది. తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అంబేద్కర్ విగ్రహం నకు పూలమాల తో ఘనంగా నివాళులు



అర్పించారు. అనంతరం ప్రదర్శన లో మాట్లాడుతూ.. స్వేచ్ఛ. సమానత్వం. సౌభ్రాతృత్వం పునాది గా గల సోషల్ జస్టిస్ రాజ్యాంగం ను డాక్టర్ అంబేద్కర్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. భారత్ రాజ్యాంగం ను 77 ఏళ్ళ నేటి వరకూ దోపిడీ పాలకులు సక్రమంగా అమలు చేయలేదన్నారు. గణతంత్ర ఫలాలు మెజారిటీ ఎస్సి. ఎస్టీ. బీసీ. మైనారిటీ ప్రజలకు దక్కలేదని ఆరోపించారు.రాజ్యాంగం ను రద్దు చేసి దళిత బహుజన ప్రజల పౌర మానవ. జీవన హక్కులను కాలరాయడానికి ఆర్ఎస్ఎస్ మోడీషా ప్రభుత్వం సిద్ధం అయ్యారని దుయ్యబట్టారు. . వారి చర్యలు తొ రాజ్యాంగ ఆశయాలు ప్రమాదం లో పడ్డాయాని ప్రజల బౌషత్ అంధకారంలో పడిందన్నారు.ఈ లాంటి పరిస్థితి ల్లో రాజ్యాంగం ను కాపాడుకోకపోతే నిమ్న జాతులకు, పౌర సమాజానికి బౌషత్ లేదని, బానిసవీత్య తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్. దశ కుమారి. ఐ హెచ్ ఆర్ సి చైర్మన్ డాక్టర్. వీ. ఎల్. రాజు..మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు. జె. ఎన్ రావు.దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ ఇటికాల. గణేష్.,నాయకులు. చిప్పరి. సుబ్బారావు. నిమ్మల శ్రీహరి. చిప్పరి సుబ్బారావు. బి. ప్రసాద్.పి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దైవ సంస్థచే సీలింగ్ ఫ్యాన్స్ వితరణ

గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని బిసి బాలికల ప్రభుత్వ వసతి గృహంలో దైవ సంస్థ 4సీలింగ్ ఫ్యాన్లు అందజేసింది.ఈ సందర్భంగా సంస్థ గౌరవాధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు సెల్ ఫోన్‌లు,టివి,ఇంటర్‌నెట్‌లకు దూరంగా ఉండాలని హితవు పలికారు.వచ్చే విద్యాసంవత్సరం నుండి కాలేజీ ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు అందించడానికి కృషి చేస్తుందన్నారు.ఈ సందర్భంగా వార్డన్ దీనసుధ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పెద్దిపాగా విజయకుమార్,బద్దె మదన్మోహన్,గుమ్మడి వినోద్‌కుమార్, గుమ్మడి టోనీ వసంతరావు,కాటి అనిల్‌కుమార్,కాటి జోత్స్న,హాస్టల్ విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** పాత మంగళగిరిలోనే తమ్మిశెట్టి రామకృష్ణ వీధిలో గల శ జగ్గారపు శ్రీనివాసరావు ఇంటి



ప్రక్కన ఖాళీ స్థలంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా జగ్గారపు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఏప్రిల్ నెలలో పద్మశాలి మహాసభ సుమారు రెండు లక్షల మందితో ఈ రాజధాని ప్రాంతం మంగళగిరిలో జలపాలని తీర్మానించుకున్నట్లు నూతన అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్యులు మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్, జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర బీసీ, చేనేత మంత్రివర్యులు సవిత, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ను ఈ సభకు ఆహ్వానించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకోటి అంజిబాబు, మునగాల నాగేశ్వరరావు బుద్ధంటి రవికిరణ్, సుమారు 150 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరైనారు

# ఉండవల్లి అరటి తోటలలో పేకాట రాయుళ్లు అరెస్ట్

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** రాజధానికి ముఖ ద్వారం ఉన్న ఉండవల్లి గ్రామం లో ఉన్న అరటితోట పొలాలలో సోమవారం పేకాట రాయుళ్ళపై టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. స్పెషల్ బ్రాంచ్ సిఐ ఆదేశాలు ప్రకారం టాస్క్ ఫోర్స్ సీఐ నేతృత్వంలో తాడేపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి 4 గురిని అదుపులోకి తీసుకున్నారు. 4 సెల్ ఫోన్లు,32,350 /రూ నగదు సీజ్ చేశారు. ఈ కే సును తదుపరి విచారణ కొరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్ కు రిఫర్ చేశారు.



# భాజాపా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

కొల్లిపర, జనవరి 26, ప్రభాతవార్త:కొల్లిపర మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంద్రు మురళీధర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని హైకోర్టు న్యాయవాది సిహెచ్.శారద ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మునగాల కృష్ణమూర్తి,జిఎస్ అశ్వనికుమార్, లోకేష్‌రెడ్డి,మణిదీప్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



# తాడేపల్లి పోలీస్టేషన్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడేపల్లి,జనవరి 26,ప్రభాతవార్త :** తాడేపల్లి పోలీస్టేషన్‌లో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎస్సై షేక్ ఖాజావలి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాం గాన్ని అందించిన త్యాగధనుల సేవలను ప్రతి భారతీయుడు నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.కార్యక్రమంలో ఎస్సైలు సాయి,అపర్ణలతో పాటు స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

